# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 28-12-2024 సంపుటి : 06 సంచిక : 84 పేజీలు : 8 వెల : రూ 3-00


### కవిటం లో 14. లక్షలతోసీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణానికి శంకుస్థాపన :ఎమ్మెల్యే పితాని తనయులు వెంకట్

పోడూరు: డిసెంబర్ 27 పోడూరు మండలం కవిటం లో పల్లె వెలుగు భాగంగా 14 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణానికి శంకుస్థాపన మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ శంకుస్థాపన చేశారు.పల్లెల్లో రహదారులు డ్రైనేజీ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని వెంకట్ అన్నారు. ఈ కార్యక్రమంలో పోడూరు ఎంపీపీ సబ్బి త సుమంగళి సాగర్ పోడూరు మండల ఎంపీడీవో బి.మంగ కుమారి గుబ్బల అప్పన్న స్వామి , మేడపాటి గంగాధర్ రెడ్డి గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి

రి.నెం. 119/2015

ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా

ఉచిత కళ్యాణ మండపం

స్వయం ఉపాధి శిక్షణ

ఉచిత రక్తదానము

ఉచిత న్యాయ సలహాలు

ఉచిత కంప్యూటర్ శిక్షణ

సంప్రదించవలసిన చిరునామా

అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్,B.A:L.L.B

ఆళ్లగడ్డ

9440232308,9494498787


# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

- ఇంటికి వెళ్లి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము
- ప్రధాని మోదీ, అమిత్ షా తదితరుల శ్రద్ధాంజలి
- కేబినెట్ భేటీలో ఘనంగా నివాళి
- వారంపాటు దేశంలో సంతాపదినాలు
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు











న్యూఢిల్లీ,డిసెంబర్27 ): భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరపున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

## పది సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలు---సీఎం చంద్రబాబు నాయుడు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 27-- మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసారని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కుటుంబాన్ని సీఎం చంద్రబాబు నాయుడు , నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి ఢిల్లీలో పరామర్శించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తోటి టీడీపీ ఎంపీలు, కేంద్ర మంత్రులతో కలిసి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి పూలమాలతో నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మృతి చెందిన మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులు అర్పించారు.

## రూ.79 వేలు దాటిన బంగారం..

అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం కావడం తోపాటు జ్యువెల్లరీ వ్యాపారుల నుంచి కొనుగోళ్లకు మద్దతు లభించడం, ఉక్రెయిన్-రష్యా యుద్ధం, మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతుం డటంతో ఇన్వెస్టర్లకు బంగారం స్వర్గధామంగా కనిపిస్తున్నది. దీంతో దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు పెరిగిపోయాయి. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.350 పుంజుకుని రూ.79,200లకు చేరుకున్నది. గురువారం తులం బంగారం ధర 78,850 వద్ద స్థిర పడింది. శుక్రవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.350 పెరిగి రూ.78,800 పలికింది. ఇక వరుసగా నాలుగో సెషన్‌లో శుక్రవారం కిలో వెండి ధర రూ.900 వృద్ధి చెంది రూ.91,700లకు చేరుకున్నది. నాలుగు సెషన్లలో కిలో వెండి ధర రూ.3,550 వృద్ధి చెందింది. నెలాఖరులో బ్యాంకర్లు, దిగుమతి దారుల నుంచి డిమాండ్ పెరిగిపోవడంతో డాలర్‌పై రూపాయి విలువ భారీగా పతనమైంది. శుక్రవారం ఫారెక్స్ మార్కెట్ ఇంట్రాడే ట్రేడింగ్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ దాదాపు రెండేండ్ల రూ.85.80లకు పతనమైంది. తిరిగి ఆర్బీఐ జోక్యంతో ట్రేడింగ్ ముగిసే సమయానికి 23 పైసల నష్టంతో రూ.85.50 వద్ద స్థిర పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్ ఫిబ్రవరి డెలివరీ ధర రూ.56 క్షీణించి రూ.76,771లకు చేరుకున్నది. మార్చి డెలివరీ సిల్వర్ కాంట్రాక్ట్స్ కిలో ధర రూ.27 పతనమై రూ.89,609లకు చేరుకున్నది.

## శ్రీశైలంలో కన్నులపండువగా ఊయలసేవ

శ్రీశైలం భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఊయల సేవ కన్నుల పండువగా జరిగింది. లోక కల్యాణం కోసం ప్రతి శుక్రవారం,పౌర్ణమి,మూలనక్షత్రంరోజుల్లోఈఊయలసేవ నిర్వహిస్తుంటారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా మహాగణపతిపూజ సంకల్పాన్ని పఠిస్తారు.అనంతరంఊయలలోవేంచేబుచేయించిన శ్రీస్వామిఅమ్మ వార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపిస్తారు. చివరగా ఊయలసేవ నిర్వహిస్తారు.

## అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ




హైదరాబాద్,డిసెంబర్27 : నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి పోలీసులు సమయం కోరారు. సంధ్య థియేటర్ ఘటనలో నాంపల్లి కోర్టులో జరిగిన విచారణకు వర్చువల్‌గా అల్లు అర్జున్ హాజరయ్యారు.విచారణను జనవరి 10కి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. గతంలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రిమాండ్ గడువు ముగియడంతో కోర్టు ముందుకు అల్లు అర్జున్ హాజరయ్యారు. డిసెంబర్ 4న ఆర్ టిసి క్రాస్ రోడ్డులో సంధ్య థియేటర్ లో పుష్ప 2 సినిమా విడుదల కావడంతో పాటు హీరో అల్లు అర్జున్ అక్కడికి రావడంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. మొత్తంగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడింది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద బయట ఉన్న అల్లు అర్జున్ రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ గడువు సైతం పూర్తి కావడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ తెలిపారు. రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం అల్లు అర్జున్ తరఫున ఆయన లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. నాంపల్లి కోర్టు ఈ పిటిషన్ విచారణ స్వీకరించింది. కోర్టులో విచారణ ప్రారంభం కాగా, కౌంటర్ ధాఖలు చేసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమయం కోరారు. దాంతో నాంపల్లి కోర్టు తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అల్లు అర్జున్ నేరుగా కాకుండా వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. మొదట అల్లు అర్జున్ విచారణకు వస్తారని నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరఫున లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లగా, అల్లు అర్జున్ అభ్యర్థనను కోర్టు మన్నించింది. నాంపల్లి కోర్టు విధించిన జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియనుందని విచారణ జరిపారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా డిసెంబర్ 4వ తేదీన సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. థియేటర్ వద్ద తొక్కిసలాట కేసు విచారణనూ సైతం నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. జనవరి 10వ తేదీన తదుపరి విచారణను చేపట్టనున్నట్లు కోర్టు వెల్లడించింది. అల్లు అర్జున్ రిమాండ్ పై సైతం అదేరోజు విచారణ జరగనుంది.

# అటవీ సంరక్షణ అందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 27-అటవీ సంపదను సంరక్షించుకుంటూ వన్యప్రాణులను కాపాడుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పచ్చర్ల ఎకో టూరిజమ్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అధి రాజ్ సింగ్ రాణాతో కలిసి జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, నంద్యాల, ఆత్మకూరు అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్లు నాగమనేశ్వరి, సాయిబాబా, అనురాగ్ మీనా, అబ్దుల్ రవూఫ్, అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అటవీ సంరక్షణలో భాగంగా అటవీ సంపద ఉత్పత్తులను కాపాడుకుంటూ వన్యప్రాణులను కూడా సంరక్షించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. బనగానపల్లి రేంజ్ లోని మంగంపేట తండాలోనీ ఫారెస్ట్ భూములను పేద ప్రజలకు డి-పట్టాలు ఇవ్వడంపై ఫారెస్ట్ అధికారులు అభ్యంతరాలు తెలపడంతో రెవెన్యూ అధికారులతో పర్యవేక్షించి తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. బండి ఆత్మకూరు రేంజ్ పరిధిలోని అడవులకు ఆనుకొని ఉన్న గ్రామాల్లో అటవీ ప్రదేశంలోనికి ప్రవేశించకుండా రెవెన్యూ, ఫారెస్ట్ భూ వివాదాల పరిష్కారానికి జాయింట్ సర్వే నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని జెసి, ఫారెస్ట్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బండి ఆత్మకూరు




మండలంలోని ఓంకారేశ్వర దేవాలయం సిబ్బంది అటవీ ప్రదేశాలలో చెట్లను నరికివేయడమే కాకుండా అనేక చెత్తపదార్థాలను అటవీ ప్రాంతంలో వేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆలయ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు.నల్లమల అటవీ ప్రాంతంలోని పెచ్చేరువు గూడెంకు సంబంధించిన గిరిజనులకు 2020 సంవత్సరంలో డి.పట్టాలిచ్చినప్పటికీ సాగు చేసుకునేందుకు అటవీ అధికారులు అనుమతులు ఇవ్వాలని ఆత్మకూరు డిఎఫ్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. అలాగే గిరిజనలు సాగు చేసుకుంటున్న భూముల్లో బోర్లు వేసుకునేందుకు అనుమతులు ఇవ్వాలని అటవీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అటవీ భూములతో పాటు, వన్య ప్రాణులను కాపాడుకోవడం మనందరి భాధ్యతని అటవీ సంపద స్మగ్లింగ్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అధి రాజ్ సింగ్ రాణా అన్నారు. ఇందుకు పోలీసు, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# సంపాదకీయం

శనివారం 28-12-2024

## పివి దార్శనికతకు ప్రతిరూపం మన్మోహన్ సింగ్!

పివి ప్రధాని కాకుండా ఉండివుంటే భారతదేశ గతి మరోలా ఉండేది. ఇప్పటిలా దేశం పరుగెత్తేది కాదేమో. ఆర్థిక సంస్కరణలతో దేశానికి పునాది వేసిన పివి...తన కార్యాచరణ కోసం నిపుణులైన వారిని ఆనాడు ఎంపిక చేసుకున్నారు. అలా ఎంపిక చేసుకున్న వారిలో అగ్రగణ్యులు మన్మోహన్ సింగ్. ఆర్థిక సంస్కరణ లకు బీజం వేయాలన్న లక్ష్యంతో పివి చాల లోతుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఆనాడు ప్రణబ్ ముఖర్జీ లాంటి వారిని కూడా కాదని ఆర్థిక శాఖను ఏరికోరి మన్మోహన్ సింగ్‌కు కట్టబెట్టారు. తన ప్రణాళిక మేరకు మన్మోహన్ మాత్రమే పనిచేయగల సమర్థుడని పివి నమ్మారు కాబట్టే ఆర్థిక సంస్కరణల రథం పరుగెత్తింది. ఆర్‌బిఐ గవర్నర్‌గా మాత్రమే.. పెద్దగా ఎవ్వరికీ గుర్తింపులేని మన్మోహన్ ఆనాడు పివి కేబినేట్‌లో చేరడంతో ఆయన ప్రతిభ కూడా బయటపడింది. పివి ప్రధానిగా బాధ్యతలు చేపట్టే నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. విదేశీ బ్యాంకుల్లో బంగారం కుదువబెట్టారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఇవన్నీ బాగా ఆకళింపుచేసుకున్న నేతగా పివి నరసిహారావు ముందుగా దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దాలన్న సంకల్పంతో తన కార్యాచరణను ప్రారంభించారు. అలా పివి తనకు చేదోడువాదోడుగా, రాజకీయ మకిలి అంటని మన్మోహన్‌ను ఎంచుకోవడం ఓ పెద్ద మైలురాయిగా చెప్పుకోవాలి. అలా పివి మార్గనిర్దేశనంలో మన్మోహన్ ఆర్థికమంత్రిగా తనవంతు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఆ సంస్కరణలే నేటికీ మనకు అన్నం పెడుతున్నాయి. పివి తీసుకుని వచ్చిన సంస్కరణలను ఆనాడు అంతా వ్యతిరేకించి నా.. ఇవాళ మనమంతా విదేశాల వైపు చూడగులుగుతున్నా..విదేశీ చదువులకు వెళుతున్నా, విదేశీ వస్తువులను కొనగలుగుతున్నా..అందుకు ఆనాటి సంస్కరణలే బీజం వేశాయి. అలా తొలిసారి మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా 1991లో బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఆధునిక భారత్ వైపు అడుగులు వేయించిన 1991 బడ్జెట్‌పై మన్మోహన్ సింగ్‌కు సొంత పార్టీ నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ముఖ్యంగా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరలను పెంచడం చాలామంది ఎంపీలకు మింగుడు పడలేదు. కానీ, మన్మోహన్ మాత్రం ఆ వ్యతిరేకతను చాలా సున్నితంగా స్వీకరించారు. ఇదంతా ఆనాటి ప్రధానిగా పివి అంతరంగం నుంచి వచ్చిన నిర్ణయం. అందుకే నాటి ప్రధాని పీవీ నరసింహారావు కూడా సభ్యులను ఒప్పించే భారం మన్మోహన్ పై వేసి మౌనంగా ఉండిపోయారు. ఈనేపథ్యంలో మన్మోహన్ తోటి సభ్యులను ఒప్పించి.. మెప్పించి ముందడుగు వేశారు. ప్రధానిగా పీవీ నరసింహారావు బాధ్యతలు చేపట్టగానే.. ఆర్థికమంత్రిగా మన్మోహన్ సింగ్‌ను ఎంపిక చేశారు. ఈ నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఎట్టకేలకు ఆయన 1991 జులై 24న గతంలో ఎప్పుడూ చూడని, భారత్ తలెత్తుకుని ముందుకు సాగేలా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. తన బడ్జెట్‌లోని వివిధ అంశాలను మన్మోహన్ ఆనాడు మీడియాకు స్పష్టంగా వివరించారు. దానిని 'బ్జడెట్ విత్ హ్యూమన్ ఫేస్'గా అభివర్ణించారు. తీవ్ర విమర్శల మధ్య కూడా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరల పెంపును సమర్థించారు. మరోవైపు సొంత పార్టీ నేతల్లో వచ్చిన అసంతృప్తిని నాటి ప్రధాని నరసింహారావు గమనించి.. ఆగస్టు1న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మీటింగ్ ఏర్పాటుచేశారు. ఎంపీలు తమ ఆగ్రహం, అసంతృప్తిని బహిరంగంగా వెళ్లగక్కేందుకు అవకాశం ఇచ్చారు. వాటిని మన్మోహన్ నేరుగా ఎదుర్కొని సమాధానం చెప్పేలా నరసింహారావు మౌనంగా ఉన్నారు. ఈ సమావేశం 2, 3 తేదీల్లో ఇది సుదీర్ఘంగా కొనసాగింది. వాటిల్లో కూడా ప్రధాని పాల్గొన్నారు. ఈసందర్భంగా మన్మోహన్‌కు కేవలం మణిశంకర్ అయ్యర్, నాథూరామ్ మిర్ధా నుంచి మాత్రమే మద్దతు లభించింది. ఇది రాజీవ్‌గాంధీ ఆకాంక్షలకు తగినట్లు ఉందని నాడు అయ్యర్ వర్ణించారు. సభ్యులను శాంతపర్చేందుకు నాడు మన్మోహన్ ఎరువుల ధరల్లో స్వల్ప తగ్గింపును చేశారు. ఎల్‌పీజీ, పెట్రోల్ ధరల్లో మాత్రం రాజీ పడలేదు. మొత్తం మీద అన్ని పక్షాలను శాంతపరుస్తూనే.. ఎరువుల ధరలపై నియంత్రణ తొలగింపును కొనసాగించ గలిగారు. వాస్తవానికి బడ్జెట్ ప్రవేశపెట్టాల్సిన జులై నాటికి భారత విదేశీ మారకద్రవ్యం పూర్తిగా అడుగం టింది. దీంతో ఆ నెల ఆర్‌బీఐ తన వద్ద ఉన్న 41 టన్నుల బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వద్ద కుదవపెట్టి విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చుకొంది. ఇదికూడాకొన్నాళ్లుమాత్రమే దేశ అవసరాలు తీర్చగలదు. దీంతో పీవీ-మన్మోహన్ జోడీ వ్యతిరేకతను ఎదురీది దేశాన్ని సంక్షోభ సుడిగుండం నుంచి ఒడ్డుకు చేర్చింది. అలా ఒక్కో సంస్కరణతో ఆర్థికంగా భారత్‌ను బలోపేతం చేయడంతో పాటు..దేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలబెట్టే అతిపెద్ద కార్యక్రమం సాగింది. ఇవాళ మారుమూల గ్రామాలకు చెందిన వారు కూడా ఉన్నత చదువులకు విమానా లెక్కి వెళుతున్నారంటే అందుకు ఆనాటి ప్రధాని పివి దార్శనికత కారణం. వెసలుబాటుతో మన్మోమన్ సింగ్ ఆర్థికరంగాన్ని బలోపేతం చేసేలా కార్యక్రమాల కు శ్రీకారం చుట్టారు.

# విద్యుత్ తీగలే కాదు,కరెంటు బిల్లులు పెట్టుకున్న షాక్

**కరెంటు చార్జీల పెంపుపై ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ సిపి నిరసన ర్యాలీ, విద్యుతు కార్యక్రమం ముందు ధర్నా మరియు ఎమ్మిగనూరు విద్యుత్ శాఖ డి.ఈ,ఏ.డి,ఏ.ఈ గార్లకు వినతి పత్రం అందజేత**



విభారే న్యూస్. కర్నూల్ ప్రతినిధి. డిసెంబర్ 27ప్రజలపై కరెంటు చార్జీల భారాన్ని మోపుతున్న కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించబడింది. వైయస్ఆర్ కూడలి నుండి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు జరిగిన ఈ ర్యాలీకి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, ప్రజలు మద్దతు తో విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి డి.ఈ,ఏ.డి,ఏ.ఈ కు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమానికి నాయకత్వం వహించిన శ్రీమతి బుట్టా రేణుక గ మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారుకూటమి ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచే విధంగా చర్యలు తీసుకుంటుందని ఆమె విమర్శించారు.ఎస్సీ, ఎస్టీ కుటుంబాల పట్ల అన్యాయం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తొలగించబడడంతో వలన, వారికి తీవ్ర ఆర్థిక భారం ఏర్పడిందని చెప్పారు.వ్యవసాయ రంగానికి సహాయం లేకపోవడం: రైతులు విద్యుత్ కనెక్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని, వెంటనే వీటిని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కరెంటు చార్జీల పెంపును రద్దు చేయాలి: ప్రభుత్వం ప్రజల భవిష్యత్తు దృష్ట్యా ఈ పెంపును తక్షణమే నిలిపివేయాలి.ట్రూ అప్ చార్జీల భారం వెనక్కి తీసుకోవాలి: రూ.15,485 కోట్ల చార్జీల భారాన్ని ప్రజలపై మోపడం అన్యాయం.ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు పునరుద్ధరించాలి: ఇది వారి ఆర్థిక స్థిరత్వానికి అనివార్యం.వ్యవసాయ పంపు సెట్ల కనెక్షన్లను వెంటనే మంజూరు చేయాలి: రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలి.ఈ ర్యాలీకి సామాన్య ప్రజల నుంచి విస్తృత మద్దతు లభించింది. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ నిరసన వ్యక్తం చేశారు. బిల్లుల పెంపుతో బాధపడుతున్న కుటుంబాలు తమ ఆందోళనను ప్రభుత్వానికి వినిపించేందుకు ఈ కార్యక్రమం ఒక వేదికగా మారింది.ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు, వారి సమస్యలకు న్యాయం చేయడంలో వైయస్ఆర్ సిపి ఎల్లప్పుడూ ముందుంటుందని శ్రీమతి బుట్టా రేణుక స్పష్టంచేశారు. బిఈకార్యక్రమంలో వీరశైవ లింగాయత్ రాష్ట్ర అధ్యక్షులు వై రుద్ర గౌడ్ ,ఎమ్మిగనూరు మండల కన్వీనర్ బి.ఆర్ బసిరెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి కాంత్ రెడ్డి ,మాజీ,నందవరం మండల కన్వీనర్ శివ రెడ్డి గౌడ్ ,మాజీ ఎల్.ఎల్.డైరెక్టర్ గడ్డం నారాయణ రెడ్డి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు వీరుపాక్షి రెడ్డి గొనెగండ్ల మండల నాయకులు బందేనవాజ్ ,వైస్ చైర్మెన్ డి నజీర్ అహమ్మద్ ,కామర్తి నాగేషప్ప ,చేనేత జిల్లా అధ్యక్షులు యం.కే శివ ప్రసాద్,సమాచారం హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి,పట్టణ అధికారా ప్రతినిధి సునీల్ కుమార్ ,మాజీ ఎంపిపి కృష్ణ రెడ్డి ,కోటేకల్ లక్ష్మన్న,దొరబాబు,మన్సూర్, రాష్ట్ర/జిల్లా/నియోజకవర్గ/మండల/ పట్టణ/ గ్రామ స్థాయి అనుబంధ విభాగాల సభ్యులు,ఎంపీపీలు,జెట్పిటీసీలు, ఎంపిటీసీలు,సర్పంచులు,అధికార ప్రతినిదులు,కోఅప్షన్ మెంబర్లు,కౌన్సిలర్లు,ఇంచార్జులు, సచివాలయ,కన్వీనర్లు,గృహ సారదులు,నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,రైతులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు :మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 27--భారత మాజీ ప్రధాని గొప్ప ఆర్థిక సంస్కరణ వేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గృహంలో దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే శిల్పారవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మనో మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణ వేత్తగా ప్రధానిగా అనేక గొప్ప సంస్కరణలను చేపట్టి అవనికపై భారతదేశ చిత్రపటాన్ని అభివృద్ధి చెందుతున్న ప్రపంచ దేశాల వరుసలో నిలువ పెబెట్టాడని భారతదేశానికి కీర్తి ప్రతిష్టలను తీసుకువచ్చాడని కొనియాడారు. భారత దేశంలో విదేశీ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం, వీరు చేపట్టిన అనేక ఆర్థిక సంస్కరణలని, అంతేకాక భారతదేశాన్ని సూపర్ పవర్ దేశంగా అభివృద్ధి చెందేందుకు డాక్టర్ మన్మోహన్ సింగ్ కృషి ఎంతైనా ఉందని తెలిపారు. దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు హయాంలో కేంద్ర ఆర్థిక మంత్రిగా వారు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు భారత్ ను అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలబెట్టాయనుటలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. డా. మన్మోహన్ సింగ్ అధికారంలో ఉన్న 10 సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు .ఈ కార్యక్రమంలో పి పి మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, దాల్మిల్ అమీర్, కౌన్సిలర్ చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ , తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు తెలియండి




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 27-- రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు తెలియజేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వైవి మురళి కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా వనరుల కేంద్రం ఉప వ్యవసాయ సంచాలకులు సరళమ్మ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారి వై.వి. మురళీకృష్ణ అధ్యక్షతన నంద్యాల జిల్లాలోని క్షేత్ర సాయి సిబ్బందికి వీఏఏలు. విహెచ్ఏ లు . అన్ని మండలాల వ్యవసాయ అధికారులకు నైపుణ్య సామర్థ్య పెంపు శిక్షణ కార్యక్రమము నిర్వహించారు .ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వై.వి. మురళీకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అమలు పరుస్తున్న వివిధ పథకాలను వివరించి పథకాలన్నీ క్షేత్ర సాయి సిబ్బంది రైతులకు చేరవేయాలని అదేవిధంగా రైతులు సాగు చేస్తున్న పంటలకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు తెలియజేసి నాణ్యమైన అధిక దిగుబడి సాధించుటకు కృషి చేయాలని కోరారు. రైతులకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త చైతన్య వివిధ పంటలలో తెగుళ్లను గుర్తింతుట మరియు వాటి నివారణకు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు గురించి తెలియచేసారు. ప్రొద్దుతిరుగుడు పంట యాజమాన్య పద్ధతులు వివరించారు . వ్యవసాయశాఖ ద్వారా అమలుపరుస్తున్న వివిధ పథకాల గురించి రైతూసేవ సిబ్బంది ద్వారా చర్చాఘోష్ఠి నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు చెన్నయ్య వివిధ సబ్ డివిజన్ ల సహాయ వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్ , ఆంజనేయులు , విజయ శేఖర్ , రామ్మోహన్ రెడ్డి, సుధకర్ , జిల్లాలోని వివిధ మండలాల వ్యవసాయ మరియు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు .

# లోకేష్ చేతికి సైకిల్ హ్యాండిల్...

విజయవాడ, డిసెంబర్ 27, ఎప్పుడో జరిగిందని అనుకుంటున్నా..ఇక తెలుగుదేశం పార్టీలో పూర్తిగా క్లారిటీ వచ్చేసింది. పార్టీ యావత్తూ ఇక నారా లోకేష్ చేతుల్లోనే ఉంది. పార్టీని బలోపేతం చేయడం కానీ, వచ్చే ఎన్నికల్లో గెలిపించడం కానీ ఇకఅంతా లోకేష్ మీదనే ఆధారపడి ఉంది. చంద్రబాబు నాయుడు జాతీయ అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ రానున్న ఎన్నికల్లో తన కుమారుడు లోకేష్ ను ముందు పెట్టి రాజకీయాలను నడిపే అవకాశముంది. ఇప్పటికే లోకేష్ రాజకీయంగా రాటు దేలారు. ఎవరు ఏంటి? వ్యూహాలు ఏవిధంగా అమలు చేయాలన్న దానిపై ఫుల్లుగా ట్రైనప్ అయ్యారు. గత పదేళ్లుగా బ్యాక్ ఆఫీస్ లో పనిచేస్తున్నప్పటికీ 2014 తర్వాత మాత్రమే ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినట్లయింది.అయితే అందరిలాగా ఆయన ఓడిపోయిన చోట మళ్లీ పోటీచేయకుండా వేరే చోటకు భయపడి పరుగుపెట్టలేదు. 2019 ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గంలో ఓటమి పాలయినా అదే నియోజకవర్గంలో 2024లో గెలిచిమరీ సత్తా చాటారు. ఈవిజయం లోకేష్ కు సులువుగా లభించలేదు. టీడీపీకి కూడా చాలా రోజుల తర్వాత మంగళగిరి నియోజకవర్గంలో విజయాన్ని అందించగలిగారు. తన తండ్రి చంద్రబాబు తరహాలోనే గుంటూరు జిల్లాలోని మంగళగిరి నియోజకవర్గాన్ని లోకేష్ అడ్డాగా మలచుకోగలిగారు. ఓడిపోయిన తర్వాత ఐదేళ్లు లోకేష్ చేసిన కృషితో పాటు సేవలు కూడా ప్రజలను ఆయన వద్దకు చేర్చగలిగాయంటారు. అలాంటి లోకేష్ మొన్నటి ఎన్నికలలో గెలిచిన తర్వాత నేరుగా పాలనలో వేలు పెట్టకపో యినా.. పార్టీ వ్యవహారాలన్నీ తానే అయి చూసుకుంటున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు రికార్డు స్థాయిలో నమోదు కావడానికి కారణం లోకేష్ అని చెప్పాలి. చంద్రబాబు కంట్లో పడే కంటే ఇప్పుడు లోకేష్ దృష్టిలో పడటం మంచిదన్న అభిప్రాయం ఎక్కువ మంది పసుపు పార్టీ నేతల్లో వ్యక్తమవుతుంది. లోకేష్ తన తండ్రి లాగా పాలనపై పెద్దగా ఫోకస్ పెట్టకుండా పార్టీని బలోపేతం చేయడంపైనే దృష్టి పెట్టారు. ప్రజాదర్బార్ పేరుతో ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నారు. సమస్యలను పరిష్కరించగలవన్నీ పరిష్కరిస్తుండటంతో ఆయనకు జనంలో కూడా క్రేజ్ పెరుగుతుంది. అదే సమయంలో సీనియర్ నేతలను పక్కన పెట్టి యువనాయకత్వానికి పగ్గాలు అప్పగించడం వెనక కూడా లోకేష్ ప్రమేయం ఉనట్లు చెబుతారు.. రానున్న కాలమంతా ఇక యువతరానిదేనన్న సంకేతాలను బలంగా పంపగలిగారు.

# ప్రైవేట్ అంబులెన్స్ దందా...

కర్నూలు, డిసెంబర్ 27, ఏపీలో ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు ఇష్టారాజ్యంగా దందా నడిపిస్తున్నారు. వారికి ప్రభుత్వ ఆసుపత్రుల సిబ్బంది సహకరిస్తున్నారనే ఆరోణలు ఉన్నాయి. ముఖ్యంగా విజయవాడ, గుంటూరు, కర్నూలు, తిరుపతి, విశాఖపట్నం వంటి ప్రధాన నగరాల్లోని పెద్దాసుపత్రుల కేంద్రంగా ఈ దందా నడుస్తోందిరాష్ట్రంలోని వివిధ పెద్ద ఆసుపత్రులకు చికిత్స కోసం ఎక్కువగా పేదలే వస్తుంటారు. ఇలా వచ్చే రోగులు ఎవరైనా మృతి చెందితే.. ఆ మృతదేహాన్ని స్వస్థలానికి తరలించేందుకు ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్లు చెప్పిందే ధర అవుతోంది. వారు అడిగినంత ఇవ్వకపోతే మరో వాహనంలో కూడా తరలించకుండా చేస్తున్నారు. కొన్నిచోట్ల అడ్డుకొని గొడవలకు దిగుతున్నారు.మహాప్రస్థానాలకు చెందిన అంబులెన్సులు ఉన్నా.. అవి అందుబాటులో లేవని ఆసుపత్రుల సిబ్బందితోనే చెప్పిస్తున్నారు. బాధితులే ప్రైవేటు అంబులెన్స్‌లను ఆశ్రయించేలా చేస్తున్నారు. లోపాయికారీ ఒప్పందం చేసుకొని సిబ్బంది కూడా కమిషన్లు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో అడిగినంత ఇచ్చుకొని మృతదేహాలను స్వస్థలాలకు తరలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందిముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ, కర్నూలు, గుంటూరు, తిరుపతి సర్వజనాసుపత్రులకు ఎక్కువగా చికిత్స కోసం వస్తుంటారు. నిత్యం వందల సంఖ్యలో రోగులు చనిపోతుంటారు. ఈ ఆసుపత్రుల్లో ఎవరు చనిపోయినా.. అక్కడ పనిచేసే సిబ్బంది క్షణాల్లో అంబులెన్స్ నిర్వాహకులకు సమాచారం ఇస్తున్నారు. దీంతో ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు నేరుగా వార్డులోకి వచ్చి అంబులెన్స్ ధరలు మాట్లాడుకుంటున్నారు.అయితే.. ఆసుపత్రుల్లో మహాప్రస్థానం అంబులెన్స్‌లు అందుబాటులో ఉన్నాయి. కానీ తక్కువ ఉంటున్నాయి. దీంతో ఆ అంబులెన్స్‌లు బయటకు వెళ్లాయని, ఆరేడు గంటలు వేచి ఉండాలని సిబ్బంది చెబుతున్నారు. ఫలితంగా బాధితులు ప్రైవేటు డ్రైవర్లను ఆశ్రయిస్తున్నారు. అంబులెన్స్ డ్రైవర్లు అడిగినంత ఇచ్చి మృతదేహాలను తరలిస్తున్నారు.కరోనా సమయంలో మొదట్లో ఇలాంటి పరిస్థితులో తలెత్తాయి. దీంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మృతదేహాలు తరలించేందుకు ధరల పట్టికను ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసింది. కొవిడ్ కాలం అవి అమల్లో ఉన్నా.. ఆ తర్వాత మళ్లీ వసూళ్ల దందా స్టార్ట్ అయ్యింది. ప్రస్తుతం జరుగుతున్న దోపిడీపై అధికారులు దృష్టిపెట్టాలని బాధితులు కోరుతున్నారు.

# తెరపైకి పరకామణి ఇష్యూ...

తిరుమల, డిసెంబర్ 27, తిరుమలలో జరిగిన లీలలు ఒకొక్కటిగా బయటపడుతున్నాయి. అక్కడి ఓ ఉద్యోగి కన్ను శ్రీవారి హుండీపై పడింది. ఆ వ్యక్తి పెద్ద జియ్యంగార్ తరపున పని చేశాడట. ఏళ్ల తరబడి శ్రీవారి పరకామణిలో ఫారెన్ కరెన్సీ, నగలు కొల్లగొట్టాడు. అతడ్ని పట్టుకున్న అధికారులు, అతడితో రాజీ పడినట్టు తెలుస్తోంది. చివరకు దొంగిలించిన మనీ ద్వారా కూడబెట్టిన ఆస్తులను కొంతమంది అధికారులు రాయించుకున్నట్లు తెలుస్తోంది. ఇదే ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది.కరోనా సమయంలో జరిగిన ఈ వ్యవహారంపై చర్చ జరుగుతున్నా, ఇప్పుడు తారాస్థాయికి చేరింది. 2020-23 సమయంలో బంగారాన్ని ఎలాగైతే స్మగర్లు అక్రమ రవాణా చేస్తున్నారో, ఆ విధంగా శ్రీవారికి వచ్చిన విదేశీ కరెన్సీ(డైమండ్స్, అమెరికన్ కాయన్స్)ని నొక్కేశాడట సదరు ఉద్యోగి. హుండీకి వచ్చిన డాలర్లను మూడో కంటికి తెలీకుండా గుట్టుచప్పుడు కాకుండా దొంగలించాడు. సిబ్బంది చెక్ చేసినా ఎక్కడా దొరికేవాడు కాడట. దొంగతనం చేసిన తర్వాత కడుపులో ఉన్న సొత్తును చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి వాటిని తొలగించుకుని వచ్చేవాడని చెబుతున్నారు. దొంగిలించిన డబ్బుతో భారీగా ప్రాపర్టీలను కొనుగోలు చేశాడు. చివరకు విజిలెన్స్ అధికారులకు ఆ వ్యక్తి అడ్డంగా దొరికిపోయాడు. దీంతో ఇంటిగుట్టు బయటపడింది. విజిలెన్స్‌లో సతీష్ కుమార్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై ఎఫ్ఐఆర్ సైతం నమోదు చేశారు.పోలీసులు ఆ వ్యక్తిని అరెస్ట్ చేయలేదు. కొందరు టీటీడీ అధికారులు పోలీసులతో కుమ్మక్కై డీల్ సెట్ చేసుకున్నారన్నది ఫస్ట్ పాయింట్. ఎఫ్ఐఆర్ అయిన తర్వాత కేసు రిజిస్టర్ చేయకుండా ఈ వ్యవహారాన్ని లోక్ అదాలత్‌కు తీసుకెళ్లారు. ఆయన దొంగలించిన ఆస్తుల్లో 70 లేదా 80 కోట్ల రూపాయలను టీటీడీకి విరాళం ఇచ్చినట్టు చేశారు.అసలు కథ ఇక్కడే మొదలైంది. శ్రీవారికికి వచ్చిన డైమండ్స్, బంగారం రూపంలో వచ్చిన కానుకల విలువ దాదాపు 90 కోట్ల రూపాయలు ఉంటుందని ఓ అంచనా. ఓవరాల్‌గా 200 కోట్ల రూపాయల కానుకలు నొక్కేశాడు. ఆ మొత్తాన్ని కొందరు టీటీడీ అధికారులు, పోలీసులు, కొందరు వైసీపీ నేతలు రాయించుకున్నారన్నది ప్రధాన ఆరోపణ. దీనిపై విచారణ జరిగిపించాలన్నది టీటీడీ బోర్డు భాను ప్రకాష్ ప్రధాన డిమాండ్.ఈ వ్యవహారాన్ని టీటీడీ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేశారాయన. ఇప్పుడు దీని చుట్టూనే తిరుగుతోంది. ఈ వ్యవహారాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానంటున్నారు. పరకామణి వ్యవహారం రాబోయే రోజుల్లో ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి నేతలు పూలమాలవేసి నివాళులు అర్పించారు.సంకీర్ణ ప్రభుత్వాన్ని ఎటువంటి సమస్య లేకుండా 10 సం.ల పాటునడిపిన సమర్థ నాయకుడు మన్మోహన్ సింగ్ అని ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాసిం వలి, విద్యార్థి విభాగం. ఎన్ ఎస్ యు ఐ.జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక సోమప్ప కూడలిలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మౌనం పాటించారు . ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి రాగా... అవి నేటికీ ఉపయోగపడుతున్న విషయం తెలిసిందే. ×దేశ వ్యాప్తంగా ఉపాధి హామీ చట్టం మొదట ఆ పథకాన్ని ప్రారంభించింది అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామంలోనే ఆ పథకం అమలు పరిచి 10 సం.లు అయిన మరల మన్మోహన్ సింగ్ , రాహుల్ గాంధీ , సోనియా గాంధీ అనంతపురం జిల్లాకు 2016 లో విచ్చేశారు అని గుర్తు చేసుకుంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో ఆయనకు ఉన్న అనుబంధం ఈ ఆర్థిక దిగ్గజానికి ఇవియే మా కన్నీటి నివాళ్ళు అని ఆయన చేసిన సేవలు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఫిక్ భాష,అన్సర్,హర్ష, విష్ణు,దురంథ్, అజయ్, సోమిరెడ్డి, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు

# కాగితాల్లోనే తగ్గిన మద్యం ధరలు

ఒంగోలు, డిసెంబర్ 27, ఆంధ్రప్రదేశ్ మద్యం విక్రయాల్లో ఎక్సైజ్ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో ప్రభుత్వానికి విమర్శలు తప్పడం లేదు. మద్యం ధరల్ని తగ్గించాలని, ప్రజలపై భారం తగ్గించాలని ముఖ్యమంత్రి స్థాయిలో భావిస్తున్నా అధికారుల నిర్వాకంతో విమర్శలు తప్పడం లేదు. దీంతో ధరల తగ్గింపు కాగితాలకు పరిమితమవుతోంది.ఆంధ్రప్రదేశ్‌లో మధ్య శ్రేణి మద్యం బ్రాండ్ల ధరలు తగ్గిస్తున్నట్టు వారం రోజుల క్రితం లీకులు వచ్చినా దుకాణాలకు మాత్రం స్టాకు చేరలేదు. ఏపీలో గత అక్టోబర్ 16 నుంచి ప్రైవేట్ మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం ధరల్ని తగ్గిస్తామని ప్రకటించినా ఆచరణలో మాత్రం అమలు కాలేదు. ప్రభుత్వ మద్యం దుకాణాల స్థానంలో ప్రైవేట్ మద్యం దుకాణాలు మాత్రమే ఏర్పాటయ్యాయి. లిక్కర్ వ్యాపారం మొత్తం రాజకీయ నేతల కనుసన్నల్లోనే సాగుతుందనే విమర్శలు వచ్చాయి.ఏపీలో మద్యం ధరలపై పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో ముఖ్యమంత్రి ఎక్సైజ్ సమీక్షల్లో చర్యలు చేపట్టాలని పొరుగు రాష్ట్రాలకు తగ్గట్టుగా ధరలు తగ్గించాలని సూచించారు. ఈ నేపథ్యంలో గత నెలలో మూడు బ్రాండ్ల ధరలు తగ్గించారు. తాజాగా క్వార్టర్ రూ.200కు పైబడిన మద్యం బ్రాండ్ల ధరలు తగ్గించాలని నిర్ణయించారు. వీటిలో బ్రాందీ, విస్కీ, రమ్, వొడ్కా వంటి మద్యం రకాలున్నాయి. అయితే కొత్త ధరల గురించి దుకాణాలకు ఇంత వరకు సమాచారం లేదని తెలుస్తోంది. ధరలు తగ్గిన బ్రాండ్లలో మాన్షన్ హౌస్ ఒకటి. ఏపీలో ప్రముఖ సినీనటుడి అభిమాన బ్రాండుగా దీనికి గుర్తింపు ఉంది. 2019లో టీడీపీ ప్రభుత్వం గద్దె దిగే సమయానికి మాన్షన్ హౌస్ క్వార్టర్ రూ.110 ఉన్న మద్యాన్ని వైసీపీ హయంలో ఓ దశలో రూ.300కు విక్రయించారు. పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ధరలు తగ్గించి చివరకు రూ.220కు ఫిక్స్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అవే ధరలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం మాన్షన్ హౌస్ బ్రాందీ క్వార్టర్ ధర రూ.220 నుంచి రూ.190కి తగ్గింది. అదే బ్రాండ్ హాఫ్ బాటిల్ ధర రూ.440 నుంచి రూ.380కి, ఫుల్ బాటిల్ ధర రూ.870 నుంచి రూ.760కి తగ్గించారు. 2019 జూన్ నాటికి మాన్షన్ హౌస్ 760 ఎంఎల్ బాటిల్ రూ.430 ఉండేది. వన్ లీటర్ బాటిల్ రూ.490కు విక్రయించేవారు.రాయల్ చాలెంజ్ సెలెక్ట్ గోల్డ్ విస్కీ క్వార్టర్ ధర రూ.230 నుంచి రూ.210కి తగ్గింది. ఇదే బ్రాండ్ ఫుల్ బాటిల్ ధర రూ.920 నుంచి రూ.840కి తగ్గించారు. యాంటిక్విటీ బ్లూ విస్కీ ఫుల్ బాటిల్ ధర రూ.1600 నుంచి రూ.1400కు తగ్గింది. ప్రస్తుతం రెండు బ్రాండ్ల ధరలు మాత్రమే తగ్గడం, అవి కూడా పాపులర్ లిక్కర్ బ్రాండ్లు కావడంతో జనంలో అసహనం తప్పడం లేదుక్వార్టర్ రూ.200కు పైబడిన మద్యం బ్రాండ్లలో క్వార్టర్ ఎక్సోఓ బ్రాందీ రూ. 290,



మాన్షన్ హౌస్ రూ.220, కొరియర్ నెపోలియన్ గ్రీన్ రూ.300, కొరియర్ నెపోలియన్ ఫ్రెంచ్ బ్రాందీ రూ.230, 8పిఎం విస్కీ రూ.210, స్లెర్లింగ్ రిజర్వ్ బి7 విస్కీ రూ.230, కైరాన్ రేరెస్ట్ రూ.300, రాయల్ గ్రీన్ రూ.220, అరిస్ట్రోక్రాట్ ప్రీమియం రూ.230, మాన్షన్ హౌస్ ఆరెంజ్ రూ.240, బ్రిటిష్ ఎంపైర్ రూ.230, జునో పింక్ వొడ్కా రూ.270, ఆల్ సీజన్ డబుల్ బారెల్ విస్కీ రూ.210గా ఉంది.ఓల్డ్ హ్యాబిట్ విస్కీ క్వార్టర్ రూ. 210, నికోల్స్ గోల్డ్, ప్రీమియం ఫెంచ్ బ్రాందీ రూ.210, రాయల్ ఎన్వీ ఎక్స్‌క్లూజివ్ ప్రీమియం విస్కీ రూ.430, స్టెర్లింగ్ రిజర్వ్ బి10 ఒరిజినల్ విస్కీ రూ.320, న్యూ కింగ్ లూయిజ్ ఫ్రెంచ్ బ్రాందీ రూ.240, సీగ్రామ్ రాయల్ స్టాగ్ క్లాసిక్ విస్కీ రూ.230, సీగ్రామ్ బ్లెండర్స్ ప్రైడ్ ప్రీమియం విస్కీ రూ.360, వివిఎస్ఓపీ డీలక్స్ బ్రాండెట్ విస్కీ రూ.210, ఓల్డ్ మంక్ రమ్ రూ.230, బ్యాగ్ పైపర్ గోల్డ్ విస్కీ రూ.230గా ఉంది.మెలిసా ప్రీమియం విస్కీ క్వార్టర్ రూ.220, ఫ్లోరెన్స్ రేరెస్ట్ రూ.210, జోర్జీస్ ప్రీమియం రూ.250, వైల్ అండ్ బ్లూ విస్కీ రూ.210, హాక్సన్ నోబుల్ రిజర్వ్ రూ.210, గ్రాంటన్ ఎక్సోఓ రూ.200, స్టెర్లింగ్ బి7 ప్రైమ్ విస్కీ రూ.230 ఉన్నాయి.వీటిలో మాన్షన్ హౌస్ బ్రాందీ, రాయల్ ఛాలెంజ్ విస్కీ ధరలు మాత్రమే క్వార్టర్‌పై రూ.30 వరకు తగ్గాయి. మిగిలిన బ్రాండ్ల ధరలు పాతవే కొనసాగుతున్నాయిక్వార్టర్ బాటిల్ రూ.200 దాటిన మద్యం బ్రాండ్ల ధరలు తగ్గుతాయని మద్యం విక్రేతలు చెబుతున్నారు. మద్యం డిస్టిలరీల నుంచి ఏపీ బేవరేజీస్ కార్పొరేషన్‌కు చేరిన మద్యం నిల్వలు సంక్రాంతి పండుగ అమ్మకాలతో పాటు జనవరి నెలాఖరు వరకు సరిపోతాయని చెబుతున్నారు. దీంతో మద్యం తగ్గింపు ధరలు ఇప్పట్లో అమల్లోకి రాకపోవచ్చని చెబుతున్నారు.దాదాపు పది బ్రాండ్ల మద్యం ధరలు తగ్గుతాయని గత వారం రోజులుగా ప్రచారం జరుగుతున్నా దానిపై ఎక్సైజ్ శాఖ ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. మద్యం ధరలు తగ్గిస్తే లాభాలు తగ్గుతాయనే ఉద్దేశంతోనే ఆలస్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో మద్యం ధరల్ని సవరించినపుడు తక్షణం అమల్లోకి వచ్చేలా ఉత్తర్వులు జారీచేసేవారు. ఇప్పుడు ధరలు తగ్గుతున్నట్టు లీకులు ఇస్తున్నా క్షేత్ర స్థాయిలో మాత్రం పరిస్థితి బిన్నంగా ఉంది.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఆర్నెల్లు దాటింది. మద్యం ధరల తగ్గింపు మాటటుంచితే ప్రైవేట్ దుకాణాల ఏర్పాటుతో ప్రభుత్వ ఆదాయం కూడా కోల్పోయిందనే విమర్శలు ఉన్నాయి. మద్యం ధరలపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది. త్వరలో ఈ కమిటీ అన్ని బ్రాండ్ల కంపెనీలతో చర్చించి ధరల సవరణపై సిఫారసు చేయనుంది. కమిటీ నిర్ణయించక ముందే కొన్ని బ్రాండ్ల రేట్లు తగ్గించుకుంటున్నాయి. మరో రెండు ప్రముఖ బ్రాండ్ల మద్యం ధరలు రెండు మూడు రోజుల్లో ధరలు తగ్గించనున్నాయి.హైకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో మద్యం ధరల సవరణ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ కమిటీ అన్ని కంపెనీలతో ధరల సవరణపై చర్చలు జరపనుంది. బాటిల్ తయారీకి ఎంత ఖర్చు అవుతుంది? ప్రభుత్వానికి వచ్చే ఆదాయంతో పాటు ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న ధరలను పరిశీలించనుంది. ఏపీ, తెలంగాణలో విక్రయించే బ్రాండ్ల ధరల్లో భారీ వ్యత్యాసాలుంటే వాటిని ప్రశ్నించే అవకాశం ఉంది.

# ముందుకు రాని వైసీపీ నేతలు...



విశాఖపట్టణం, డిసెంబర్ 27,వైసీపీ నుంచి జంప్ అయ్యే వాళ్లు జంప్ అయ్యారు. పార్టీలో ఉన్న నేతలు మాత్రం జెండా మోసేందుకు ఆసక్తి చూపడం లేదట. పార్టీ మారేందుకు దారులు వెతుకున్నా.. కూటమి పార్టీలు జాయిన్ చేసుకునే పరిస్థితి లేదు. పోనీ వైసీపీలోనే ఉండి కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామంటే.. తమను ఎక్కడ కార్నర్ చేస్తారో.. ఏ కేసులో అరెస్ట్ చేస్తారో..ఏ స్కామ్‌ను బయటికి తీస్తారో అని టెన్షన్ పడుతున్నారట ఫ్యాన్ పార్టీ లీడర్లు.ఎన్నికల్లో ఘోరమైన ఓటమి తర్వాత మెల్లమెల్లగా కోలుకుంటోంది వైసీపీ. ఓ పక్క పార్టీలో నేతలు ఒక్కొక్కరుగా వెళ్ళిపోతున్నా..నిత్యం ప్రభుత్వ తప్పిదాలు ఎత్తి చూపుతూ ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తోంది. అంతేకాకుండా కొన్ని అంశాలపై పోరుబాటకు పిలుపునిచ్చింది వైసీపీ. అయితే అధినేత పిలుపునిచ్చిన కార్యక్రమాలపై పార్టీ నేతల నుంచి డిఫెరెంట్ ఓపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయి.ఇటీవల వైసీపీ అధినేత మూడు అంశాలపై నిరసన కార్యక్రమాలకు పిలుపిచ్చినా.. నేతలు అంతగా రెస్పాండ్ అవ్వడం లేదు. ఎన్నికల్లో ఓటమి తర్వాత డీలా పడిపోయిన చాలామంది నేతలు అప్పుడే నిరసన కార్యక్రమాలు అంటే ఆసక్తి చూపడం లేదట. ఇప్పటికే కొందరు మాజీమంత్రులు, కీలక నేతలు, చాలామంది మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాలకు దూరంగా ఉంటున్నారు. ఒకవైపు ఓటమి బాధ..మరోవైపు కేసుల భయంతో పార్టీ యాక్టివిటీస్‌ను పెద్దగా పట్టించుకోవడం లేదట ఫ్యాన్ పార్టీ లీడర్లు.రైతు సమస్యలు, ధాన్యం కొనుగోలు, విద్యుత్ చార్జీల భారం, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల వంటి అంశాలపై రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది వైసీపీ అధిష్టానం. అయితే ఈ నెల 13న జరిగిన ధాన్యం కొనుగోలు నిరసన కార్యక్రమానికి ఆశించిన స్థాయిలో లీడర్లు, క్యాడర్ పార్టిసిపేట్ చేయలేదు. అక్కడక్కడ మాత్రమే ధర్నాలు చేశారు నేతలు. జిల్లా కేంద్రాల్లో జరిగిన నిరసనలకు పెద్దగా రెస్పాన్స్ రాలేదని వైసీపీ నేతనే చర్చించుకుంటున్నారు. బయటికి వచ్చిన కొందరు నేతలను పోలీసులు అరెస్టు విద్యుత్ భారంపై నిరసనలకు పిలుపునిచ్చింది వైసీపీ. దాంతో పాటు ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని జనవరి 3న ఆందోళన చేయబోతున్నారు. అయితే అప్పుడే నిరసనలు, ధర్నాలు అంటే ఎలా అంటూ లోలోపల గునుక్కుంటున్నారట పార్టీ నేతలు. ఒక పక్క ఓటమి ఎఫెక్ట్.. మరోవైపు కేసులు.. ఇలాంటి పరిస్థితుల్లో కార్యక్రమాలు అంటే కష్టం అంటున్నారట. గ్రౌండ్ లెవల్‌లో పరిస్థితి అర్థం చేసుకోకుండా నిరసనలకు పిలుపునివ్వడం సరికాదని ఒకరి దగ్గర ఒకరు గుసగుస పెట్టుకుంటున్నారట. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు మాత్రమే అయింది. ఇంకా కొంత సమయం తర్వాత ఇలాంటి కార్యక్రమాలు చేయాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారట కొందరు నేతలు..పార్టీ నేతలు ఎవరూ ఈ విషయాలను డైరెక్టుగా అధిష్టానం పెద్దలకు చెప్పే ప్రయత్నం చేయడం లేదు. వైసీపీ అధినాయకత్వం మాత్రం..నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఒత్తిడి తెస్తుంది. ఆరు నెలలు సమయం చాలా ఎక్కువ అని అంతేకాకుండా ప్రజలు ఈ మూడు అంశాలపై ఇబ్బందులు పడుతున్నారని..అపోజిషన్‌గా ఆందోళన నిరసనలు చేస్తే ప్రభుత్వంలో కదలిక వస్తుందని చెప్తున్నారట అధిష్ఠానం పెద్దలు. దీంతో అటు అధిష్టానం ఒత్తిడి ఇటు క్యాడర్ నుంచి సపోర్ట్ లేక, మరో పక్క కేసుల భయంతో సతమతం అవుతున్నారట ఫ్యాన్ పార్టీ లీడర్లు. చూడాలి మరి రాబోయే రెండు నిరసన కార్యక్రమాలకు..వైసీపీ క్యాడర్, లీడర్ల నుంచి ఏ స్థాయిలో రెస్పాన్స్ ఉంటుందో.

# మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్ కు బద్వేల్ లో వైసిపి నాయకుల ఘన నివాళ

బద్వేలు,నిరాడంబరమైన మూలాల నుండి ఎదిగి గొప్ప ఆర్థిక వేతగా ఇది ఆర్థిక మంత్రిగా సహాబి వేదం ప్రభుత్వ పదవులలో పనిచేసే సంవత్సరాలుగా మన దేశ ఆర్థిక విధానంపై బలమైన ముద్ర వేసుకున్న ఆర్థిక సంస్కర్త మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణానికి చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ. నివాళులర్పించిన జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి ,ఎమ్మెల్సీ డిసీ గోవింద్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ , నియోజకవర్గ యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి నియోజకవర్గం నాయకులు తదితరులు పాల్గొన్నారు×

# విద్యుత్ చార్జీలపై వైకాపా నిరసనలు

కాకినాడ,కూటమి ప్రభుత్వం ప్రజలపై పెంచిన విద్యుత్తు చార్జీలు భారాన్ని వెంటనే ఉపసహరించుకోవాలని కాకినాడ లో వైఎస్ఆర్సిపి నాయకులు, శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు... మాజీ మంత్రివర్యులు, కాకినాడ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కురసాల కన్నబాబు, కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సిటీ వైఎస్ఆర్సిపి కార్యాలయం నుండి ఎలక్ట్రికల్ ఎస్సీ కార్యాలయం వరకు వైఎస్ఆర్సీపీ శ్రేణులతో ర్యాలీగా చేరుకొని కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు అనంతరం ఎస్సీకి వినతిపత్రం అందజేశారు...ఈనిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాకినాడ సిటీ,రూరల్ నియోజవర్గాలకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,శ్రేణులు పాల్గొన్నారు..

# రామచంద్రాపురంలో వైకాపా నిరసన ర్యాలీ

కోనసీమ, రామచంద్రాపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పిలుపుమేరకు పోరుబాట కార్యక్రమం జరిగింది. నియోజవర్గ ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో వైయస్ఆర్సీపీ కార్యాలయం నుంచి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు. తరువాత విద్యుత్ ఛార్జీ తగ్గించాలని విద్యుత్ సబ్ స్టేషన్ అధికారులకు వినతిపత్రం అందజేసారు

# అమలాపురంలో విద్యుత్ చార్జీలకు వైసీపీ నాయకులు ఆందోళన...

అమలాపురంఅంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద వైసీపీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. పేదలపై మోపిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేసారు. మాజీ మంత్రి పీనిపే విశ్వరూప్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా ప్రజలపై 15 వేల భారం మోపింది. గత ఐదు సంవత్సరాల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్లు పథకాన్ని తీసేసింది. ఎస్సీ,ఎస్టీలకు 200 ఉచిత యూనిట్లు తక్షణమే కొనసాగాలని అన్నారు. ప్రజలపై మోపిన విద్యుత్ ఛార్జిలను తగ్గించాలని డిమాండ్ చేసారు.18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు 1500 ఇస్తానన్న పథకాన్ని వెంటనే అమలు చేయాలని అమలాపురం మాజీ ఎంపీ అనురాధ అన్నారు

# విశాఖలో రోడ్డెక్కిన వైకాపా నేతలు

విశాఖపట్నం,ఏపీలో వైసీపీ పోరు బాట పట్టింది.ఎన్నికల సమయంలో కరెంటు చార్జీలను తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆర్నెల్లలోనే 15,485.36 కోట్ల భారాన్ని ప్రజలపై మోపిన సీఎం చంద్రబాబు సర్కారుపై వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కరెంటు చార్జీల పెంపునకు నిరసనగా ఆందోళన చేపట్టారు.దీంట్లో భాగంగా విశాఖలో మాజీ మంత్రి అమర్ తో పాటు వైసీపీ నేతలు రోడెక్కి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.ఎన్నికలకు ముందు నాణ్యమైన విద్యుత్ ఇస్తామని, విద్యుత్ చార్జీలు పెంచమని హామీ ఇచ్చారని, కానీ ఇప్పుడు కోట్ల రూపాయలకు పైగా భారాన్ని పేదలపై మోపారని అన్నారు.బాబు షూరిటీ బాదుడి గ్యారెంటీ అనే తరహాలో చంద్రబాబు పాలన ఉందని చెప్పారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి.





విభారే. కర్నూల్ ప్రతినిధి. డిసెంబర్ 27ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న జర్నలిస్టు లు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి కోరారు. ఈరోజు కర్నూల్ మండలం పసుపుల తన స్వగ్రామంలో జర్నలిస్టుల ఉచిత వైద్య శిబిరం కరపత్రాలను ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు ముఖ్యపాత్ర పోషిస్తున్నారన్నారు. వేలపాలలేని విధులను జర్నలిస్టులు నిర్వహిస్తూ జనం కోసమే జర్నలిజం అంటూ పోరాడుతున్న జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఫోటో వీడియో జర్నలిస్ట అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మీసాల రామస్వామి మాట్లాడుతూ ఈనెల 28న కలెక్టర్ కార్యాలయం సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం మీడియా రూమ్ దగ్గర జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, 28న జర్నలిస్టులకు కంటి పరీక్షలు, వినికిడి సమస్యలు, ఎముకల సమస్యలు తో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులకు ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చెన్నయ్య, రవి జయ బాబు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 30 నుండి తిరుమలలో అధ్యయనోత్సవాలు

తిరుమల,తిరుమల శ్రీవారికి ఏడాది పూర్తి నిర్వహించే 450 పై చిలుకు ఉత్సవాలలో 25 రోజుల అత్యంత సుదీర్ఘమైన అధ్యయనోత్సవాలు ఈ ఏడాది డిసెంబరు 30 నుంచి 2025 జనవరి 23వ తేదీ వరకు తిరుమల ఆలయంలో ఘనంగా జరగనుంది. సాధారణంగా ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందుగా శ్రీవారి సన్నిధిలో దివ్యప్రబంధ పాసుర పారాయణంగా పిలిచే ఈ అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ సందర్భంగా స్వామివారి ప్రాశస్త్యంపై 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జీయంగార్లు గోష్ఠిగానం చేస్తారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4 వేల పాశురాలను 25 రోజుల పాటు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో శ్రీవైష్ణవులు పారాయణం చేస్తారు. కాగా, తొలి 11 రోజులను పగల్‌పత్తు అని, మిగిలిన 10 రోజులను రాపత్తు అని వ్యవహరిస్తారు. 22వ రోజున కణ్ణినున్ శిరుత్తాంబు, 23వ రోజున రామానుజ నూర్రందాది, 24వ రోజున శ్రీవరాహస్వామివారి శాత్తుమోర, 25వ రోజున అధ్యయనోత్సవాలు పూర్తవుతాయి.

# సిబ్బంది సమన్వయంతో పని చేయాలి...

## జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్






విభారే న్యూస్. కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 27 కానిస్టేబుల్ అభ్యర్థులకు డిసెంబర్ 30 నుండి ఫిబ్రవరి 1 వ వరకు దేహదారుఢ్య పరీక్షలు.? అభ్యర్దుల పట్ల మర్యాదగా, సహానంతో వ్యవహరించాలి... బాగా పని చేయాలి. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు( ఒఖూఒఖీః) పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు ( కర్నూలు, నంద్యాల) జిల్లా కు సంబంధించి పోలీసుకానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఒఖూఖ 2 వ బెటాలియన్ లో డిసెంబర్ 30 వ తేది నుండి ఫిబ్రవరి 1 వరకు దేహదారుఢ్య పరీక్షలు జరగనున్నాయని జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ తెలిపారు. ఈ సంధర్బంగా శుక్రవారం పరీక్షల నిర్వహణలో పాల్గొనే పోలీసు సిబ్బందితో జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లా ఎస్పీ సమావేశమై మాట్లాడారు. ఫిజికల్ మెజర్మెంట్ ఉ ఎఫిషియన్సీ పరీక్షలను ప్రణాళికాబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పరీక్షల నిర్వహణ సిబ్బంది బాధ్యతల పై అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు( ఒఖూఒఖీః) ఆదేశాలు, నియమ నిబంధనలు మేరకు ఈ పరీక్షలు సవ్యంగా జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అభ్యర్థులు ఆయా తేదీల్లో నిర్దేశిత సమయంలోనే చేరుకోవాలన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ జిరాక్సు కాఫీలు వెంట తీసుకు రావాలన్నారు. ఉద్యోగం సాధించాలనే ఒత్తిడిలో అభ్యర్థులు ఉంటారని, వారి పట్ల మర్యాదగా , సహానంతో వ్యవహరించాలని పోలీసుసిబ్బందికి జిల్లా ఎస్పీ సూచించారు. ఈ దేహదారుఢ్య పరీక్షలకు సుమారు 10 వేల మంది అభ్యర్థులు హాజరుకావచ్చన్నారు. అభ్యర్థులకు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత బయోమెట్రిక్, ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు , ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు ఉంటాయన్నారు. రిజల్ట్ కౌంటర్ వరకు అంచెలంచెలుగా సమగ్రంగా విధులు నిర్వర్తించేలా అవగాహన చేశారు. ఎమైనా సందేహాలు, సమస్యలుంటే పోలీసు ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. పోలీసు కానిస్టేబుళ్ళ దేహదారుఢ్య పరీక్షల రిక్రూట్ మెంట్ పూర్తయ్యే వరకు అందరూ బాగా పని చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , జిల్లా పోలీసు కార్యాలయం సూపరింటెండెంట్లు , డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నార

# ఏపీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పరిగెల మురళీకృష్ణ



విభారే న్యూస్. కర్నూలు ప్రతినిధి. డిసెంబర్ 27 ఆంధ్రప్రదేశ్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మాజీ సభ్యులు పరిగెల మురళి కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలుపుతూ రాష్ట్ర విభజన అనంతరం అనేక సవాళ్లను ఎదుర్కొంటూ, ఈ విద్యా సంవత్సరం ఏకంగా ఆంధ్రప్రదేశ్లో అడ్మిషన్ నిలిపివేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. ఆంధ్రప్రదేశ్లో సార్వత్రిక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ తీసుకుని ఇంకా పూర్తి చేయని ఆంధ్రప్రదేశ్కు చెందిన విద్యార్థులు సుమారు రెండు లక్షల మంది ఉన్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఎన్నో విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కాలేజీలు ఉన్నప్పటికీ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైపు విద్యార్థులు మొగ్గు చూపుతున్నారని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన విద్యార్థులు సిబ్బంది పట్ల తెలంగాణలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు సవతి తల్లి ప్రేమ చూపుతున్నప్పటికీ 2023 - 24 విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లోని అభ్యాసక సహాయ కేంద్రాలు సుమారు 12 వేల మంది విద్యార్థులు చేరారని తెలిపారు. సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ప్రతి ఏడాది వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల విద్యార్థులు సుమారు 89% మంది అడ్మిషన్ తీసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థుల్లో సుమారు 48 నుండి 49 శాతం మహిళలు ఉంటున్నారని, పేదలు బడుగు వర్గాల విద్యార్థుల సౌకర్యార్థం రాష్ట్రంలో తక్షణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయంను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్లోని అధ్యయన కేంద్రాలు అడ్మిషన్ తీసుకున్న విద్యార్థుల నుంచి వసూల్ అయ్యే ఫీజుల మొత్తం సుమారు 21 కోట్ల రూపాయలకు పైగా తెలంగాణ తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం స్వల్పంగా నిధులు కేటాయించిన విశ్వవిద్యాలయాన్ని నిర్వహించ వచ్చునని ఆయన తెలిపారు. యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ నిబంధన ప్రకారం యూనివర్సిటీ సంవత్సరంలో రెండుసార్లు అడ్మిషన్ తీసుకోవచ్చునని దాని ప్రకారం ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఆంధ్రప్రదేశ్లో యూనివర్సిటీ ఏర్పాటుపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఈ విద్యా సంవత్సర నష్టపోకుండా అడ్మిషన్లు తీసుకునేందుకు వీలు కల్పించాలని ఆయన కోరారు. యూనివర్సిటీ వ్యవహారాలు చూసేందుకు డిస్టెన్స్ ఎడ్యుకేషన్లో అనుభవం ఉన్న వారిని నియమిస్తే పటిష్టంగా విద్యార్థులకు సేవలు అందించి వీలు ఉంటుందని ఆయన తెలిపారు. అడ్మిషన్ సంఖ్య పెరిగేందుకు దోహదం చేస్తుందని సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. గడిచిన మూడు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్లోని అభ్యాసక సహాయ కేంద్రాల్లో పని చేస్తున్న పార్ట్ టైం సిబ్బందికి జీతాలు కూడా నిలిపి వేయడం సరికాదన్నారు . అనేక ఇబ్బందులు కష్టాలు పడ్డాక ఇటీవల వారి జీవితాలు చాలావరకు అందాయని ఇంకా కొంతమందికి కొన్ని నెలల జీతాలు రావాల్సి ఉంటుంది అన్నారు.

# వైయస్సార్ నగర్ అభివృద్ధే మా ధ్యేయం

## టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 27--నంద్యాల స్థానిక 38వ వార్డు వైఎస్సార్ నగర్ అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని అదే మా లక్ష్యం మా ద్వేయం అని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. అక్కడ జరుగుతున్న జరుగుతున్న , అభివృద్ధి పనులను ఎన్ఎండి ఫిరోజ్ పర్యవేక్షించారు. సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే అభివృద్ధి పనులను శరవేగంగా చేస్తున్నామన్నారు . ఎలక్షన్ టైం లో ఏవైతే హామీలు ఇచ్చావెూ వాటన్నిటిని కచ్చితంగా పరిష్కరిస్తామన్నారు అనంతరం అక్కడ 15 లక్షల 60 వేలతో జరుగుతున్న డ్రైనేజీ పనులను , 31 లక్షలతో జరగబోయే రోడ్డు పనులను , కరుణామయ స్కూల్ రోడ్డుకు 10 లక్షలు , కచ్చా కాలువలకు 1 లక్ష 82 వేల రూపాయల మంజూరు కావడం జరిగిందన్నారు. వీటన్నిటినీ త్వరలోనే ప్రారంభించి ప్రజలకు మంచి చేస్తామని తెలిపారు . అలాగే మిగిలిన రోడ్లు కాలువలు కూడా మంత్రి గారి దృష్టికి తీసుకుని వెళ్లి వాటి కావాల్సిన నిధులను కూడా రిలీజ్ చేయించుకుని వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు . ఈ కార్యక్రమంలో దేరెడ్డి శివనాగిరెడ్డి , తాటికొండ బుగ్గరాముడు , మరాఠీ సూరి , మల్లె పోగు సురేష్ (మేషక్) , కల్కి రాఘువేంద్ర , కసిరెడ్డి ప్రసాద్ రెడ్డి , కోటేశ్వరుడు , శంకర్ , దేను నాయక్ , నందం బాబురావు , గుండుపాపుల ఖలీల్ , మీసాల లక్ష్మయ్య , పాస్టర్ సురేష్ , పాస్టర్ ఏసుపాదం , దేరెడ్డి పరమేశ్వర్ రెడ్డి , సీడ్ కంపెనీ సురేష్ , పాస్టర్ ఓబన్న , ఇస్మాయిల్ సుధాకర్ , బాషా తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల పెనుభారాన్ని తగ్గించండి

## మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి. ఎమ్మెల్సీ ఇసాక్ బాష



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 27--రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కేవలం 6నెలల వ్యవధిలోనే రెండు సార్లు విద్యుత్ చార్జీలను పెంచి రాష్ట్ర ప్రజలపై కరెంటు చార్జీల బాదుడును పెంచిందని, పెంచిన కరెంట్ చార్జీలను కూటమి ప్రభుత్వం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నంద్యాల నియోజకవర్గంలో శుక్రవారం వైఎస్సార్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యర్తలు, విద్యుత్ వినియోగదారులు పెద్ద ఎత్తున నంద్యాల పట్టణం సాయిబాబ నగర్ ఆర్చ్ నుండి ర్యాలీగా తరలి వచ్చి విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎస్ఈ సుధాకర్ కుమార్ కు పెంచిన చార్జీలను తగ్గించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజల వద్దకు వెళ్లి విద్యుత్ చార్జీలను పెంచమని మోసపు వాగ్దానాలను గుప్పించారని విమర్శించారు. అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్న 6నెలల కాలంలో రెండుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి రాష్ట్ర ప్రజలపై దాదాపుగా 15485కోట్ల అదనపు భారాన్ని మోపడం దారుణం అన్నారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ... అపద్దపు వాగ్దానాలతో ప్రజలు మోసపోయారని, కనువిప్పుకలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పి పి మధుసూదన్ రెడ్డి వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ , వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్ కోఆప్షన్ సభ్యులు వార్డు ఇన్చార్జిలు సర్పంచులు ఎంపీటీసీలు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ గారి మరణం దేశానికి తీరని లోటు

## ఆర్థిక సంస్కరణల రూప శిల్పి మన్మోహనుడు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పరిగెల మురళీకృష్ణ

విభారే న్యూస్.. కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 27భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి, ప్రపంచానికి తీరని లోటు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మాజీ సభ్యులు పరిగెల మురళీకృష్ణ అభిప్రాయపడ్డాడు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ గసంతాప సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి మన్మోహన్ సింగ్ చిత్రపటమునకు పూలమాలు వేసి నివాళులర్పించిన అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, అవిశ్రాంత యోధుడు, మహోన్నత నాయకుడు, భారత దేశ ఆర్థికశిల్పి మన్మోహన్ సింగ్ ని ఆయన మరణం దేశానికి తీరని లోటని వారి కుటుంబ సభ్యులకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేయు చున్నదని, రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా, అంతకు ముందు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, మన దేశానికి ఆయన అందించిన సేవలు అమూల్యమని, మన్మోహన్ సింగ్ గసారథ్యంలో మన దేశం అత్యధిక వృద్ధి రేటు సాధించి, ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలియజేశారు. ఇండియన్ ఎకానమీ సూపర్ పవర్ గా గుర్తించబడిందని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంలో మన్మోహన్ సింగ్ సంస్కరణలు కీలకమనీ, ప్రపంచాన్ని కుదిపేసిన ఆర్థిక మాంద్యం ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడకుండా గాడిలో పెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ గారికే దక్కుతుందని, డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు హక్కుల ఆధారిత విప్లవం భారత రాజకీయాల్లో సరికొత్త శకాన్ని సృష్టించిందని, సమాచార హక్కు చట్టం మన దేశ పౌరుల హక్కులను కాపాడితే, ఉపాధి హామీ పథకం నిరుపేదల జీవితాలకు మార్గదర్శి అయ్యిందని తెలియజేశారు. ఆ మహనీయుడి సంస్కరణలు, సాధించిన విజయాలు మన దేశ ప్రతి పౌరుడికి ఆదర్శంగా నిలవాలని కోరుచున్నానని మురళీకృష్ణ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, పార్లమెంటు కాంగ్రెస్ ఇంచార్జ్ పీజీ రాం పుల్లయ్య యాదవ్, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ కాంగ్రెస్ నాయకులు జి వెంకట శివారెడ్డి, ఎన్ సి బజారన్న, పోతుల శేఖర్, కే సత్యనారాయణ గుప్త, జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు బి బతుకన్న, ప్రధాన కార్యదర్శి ఎన్ సుంకన్న, షేక్ ఖాజా హుస్సేన్ అనంతరత్నం మాదిగ, డివి సాంబశివుడు, షేక్ ఖాద్రీ పాషా, ఎస్ ప్రమీల, కే రాఘవేందర్ రెడ్డి, ఈ లాజరస్, షేక్ మాలిక్, డబ్ల్యూ సత్యరాజు, మిన్నెల్ల హుస్సేన్, వసీం, రంగస్వామి, అక్బర్ రుక్సానా, మొదలగు వారు పాల్గొన్నారు.




EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190